66 శుద్ధిచేసిన గంధకము నుపయోగించు విధములు 58

చతుర్థాశ్వాసము.

67 సూతికాభరణము 59
68 వాతరాక్షసము 61
69 ఆనందభైరవి 62
70 సన్నిపాతభైరవి 62
71 షడుణము 64
72 సూతాది లోహము 65
73 వైష్ణవీరసము 66
74 మేహాంతక రసము 66
75 కాలకూట రసము 67
76 యోగినీరసము 69
77 లోహ రసాయనము 70
78 ప్రతాప లంకేశ్వరము 71
79 కాంతవల్లభ రసము 72
80 మృతోద్ధాపన రసము 73
81 పూర్ణచంద్రోదయము 74
82 హేమరజత రసాయనము 75
83 పైత్యాంతక రసము 76
84 హిరణ్య గదర్భరసము 77
85 శ్రీ లక్ష్మీనారాయణ రసము 78
86 బ్రహ్మాస్త్ర రసము 79
87 రాజౌషధము 80
88 బాలసూర్యోదయము 81

---

శ్రీ

శుభమస్తు.

# ధన్వంతరి విజయము

## ప్రథమాశ్వాసము.

### ఇష్టదేవతాప్రార్థనము.

సీ. శ్రీకృష్ణమూర్తిని సేవజేయుచునుందు
శరణుజొచ్చితినయ్య శంభునకును
బ్రహ్మదేవునినెప్డు బ్రార్థనజేసెద
విఘ్నవినాయకుపూజ విడువకుందు
ధన్వంతరిపదముల్ తప్పకకొల్చెద
మొక్కెదశ్వినులకు మోదమలర
సకలలోకకవుల సన్నుతిజేసెద
భారతి నినుచాల బ్రస్తుతింతు
గీ. శబ్దశాస్త్రంబు ఛందస్సు చదువలేదు
సమ్మతిని నన్నురక్షించు నెమ్మనమున
చిత్తగింపుము మనవిని శీఘ్రముగను
వాక్కుదయచేయుమమ్మయో వాణివేగ.

తా. శ్రీమన్నారాయణమూర్తిని సదా సేవజేయుచు నున్నా
ను. ఓ సాంబశివమూర్తీ నీకు శరణుజేయుచున్నాను. ఓ బ్రహ్మదేవ ని
న్ను ఎల్లప్పుడును నేను బ్రార్థనజేయుచున్నాను. ఓ విఘ్నేశ్వరుండా

తీవుచేతనుతల త్రిప్పుచుండు
నిద్రపట్టక తాను నిలుకడదప్పియు
శోభకాసలుశ్వాస సోలుచుండు
గీ. వాతపైత్యంబులెప్పుడు వదలకుండు
మూడుమాసంబులకుదాక మూల్గుచుంచు
హరియుకృపచేత జీవించునవనియందు
విష్ణుబైరాగితో బల్కె విశదముగను.

తా. కర్ణిక సన్నిపాతములకుండుగుణాలు ప్రబలమైనటువంటిగుణాలు కన్పించును. ఇక కడుపులో ఆర్భటయును కళ్ళుకలిగి నొప్పిగానుండును. రెండుచెవులదరిని రెండుబిళ్ళలువేసి బాధచేతను శిరస్సు త్రిప్పుకొనుచుండును. నిద్రపట్టక నిజబుద్ధితప్పియుండును. శోఫలును, కాసలును, శ్వాసలును వాటిచేతను స్రుక్కుచుండును. వాతమును పైత్యమును ఈరెండును వదలకుండును. మూడునెలలు దనుక కర్ణికసన్నిపాతము వదలకుండనుండును. అని విష్ణుమూర్తి బైరాగితో విశదముగాఁ బలికినాడు.

## 20. అసాధ్యసంధులు.

సీ. చిత్తంబు చెదరంగ శీతంబు గ్రుంగించి
శీతాంగమును నేగు శీఘ్రముగను
అంతకసన్నియు హతమని తెలియఁడి
రుగ్దాహసన్నియురుత్తయగును
భగ్ననేత్రపుసన్ని భంగంబుగావించు
రక్తేష్టివేంచేయు రమణవిడిచి
కంఠకుబ్జకసన్ని గళమునుబిగబట్టి
కదలకుండగ ప్రాణికడకు జేర్చు
గీ. ఆపదలుజెంది యాభిన్యమంతమగును
హరిహరాదులకీవియును నారునొకటి



సాధ్యములుగావుజనులకసాధ్యమవును
విష్ణుబైరాగితోఁ జెప్పె విశదముగను.

తా. మనస్సు చెదరిపోవులాగున దేహము శీతలమై శీతాంగ సన్నిపాతము వెడలిపోవును. అంతకసన్నిపాతము హతమని తెలియవలసినది. రుగ్దాహసన్నిపాతము రుత్తయగును భగ్ననేత్రసన్నిపాతము భంగముచేసిపోవును. రక్తేష్టిసన్నిపాతము వెళ్లునది నిజము కంఠకుబ్జక సన్నిపాతము గొంతుక గట్టిగాబట్టుకొని ప్రాణము దీసివేయును. అభిన్యాసన్నిపాతము మహా ఆపత్తును జెంది హతమైపోవును విష్ణుకును ఈశ్వరునకును ఈయేను సన్నిపాతములు సాధ్యముకానివి అని విష్ణుమూర్తి బైరాగితో విశదము బలికినాడు.

## 21 శీతాంగము.

సీ సీతాంగసన్నియు శీఘ్రంబ వినఁడయ్య
యతిపైత్యదేహమైయలరుచుండు
వాంతిగలుగునుండు వశిగ మూర్ఛిల్లియు
వదలకుండగచాల వదలకుండు
వేసిన కాల్చెయ్యి వేసినట్టేయుండు
వెక్కిళ్ళువచ్చును వెడపకుండ
కుతికలోశ్లేష్మము కుటిలమైయుండును
దాహమునెగరోజు దగ్గుచుండు
గీ. వీనులకుమాటలేవియు వినఁగరావు
హరిహరాదుల కీసన్ని యలవికాదు
పశువుగునాటికీరోగి ప్రాణివిడుచు
విష్ణుబైరాగితోఁ జెప్పె విశదముగను.

తా. శీతాంగసన్నిపాతములకుండు గుణములు శరీరము శీతలమయి యుండును. వాంతివెళ్ళుచుండును. మూర్ఛగలిగి యుండును. వణకుచుండును. కాళ్ళుచేతులును ఏలాగువేసినవి ఆల్లాగేయుం

## 29. పిత్తజ్వరలక్షణము. 29 పిత్తజ్వరము

సీ. పిత్తజ్వరగుణంబు ప్రియముగా వినరయ్య
అతిసారమును నిద్రయలసటయును
వచ్చనై నెర్రనై పసుమూత్రముమలంబు
నక్రపుమాటలు వదరుచుండు
దాహ మధికముగ దాగుచునుండును
ముందువాంతియు వెన్క మూర్ఛవచ్చు
మనుజులజూచియు మదపుమాటలుబల్కు
నోరు చేదైయుండు నోరువాడు
గీ. పసపుచాయను నేత్రముల్ వరగుచుండు
పెద్దమాటలు తరుచుగా పేలుచుండు
హస్తమును నాభితీవ్రమై యాడుచుండు
విష్ణుభైరాగితోఁ బల్కె విశదముగను.

తా. పిత్తజ్వరమునకుండు గుణములు. అతిసారమును, నిద్రను, అలసటను కలిగియుండును. మూత్రమును, మలమును, నెర్రిగానైన, పచ్చగానైన పడును. చెడుగుమాటలు ఆడుచుండును. దాహము మిక్కిలి పుచ్చుకొనును ముందుగావాంతి, వెనుక మూర్ఛయును వచ్చును. ప్రజలనుజూచి మదించినమాటలు ఆడును నోరుచేదును ఎండియుండును. నేత్రములు పసుపుచాయగానుండును పెద్దమాటలు ఆడుచుండును. చేతులును, నాభియును త్వరితముగా ఆడుచుండును అని విష్ణుమూర్తి భైరాగితో విశదముగా బలికినాడు.

## 30. కఫజ్వరలక్షణము.

సీ. కఫజ్వరంబును మీరు కరుణలో వినరయ్య
ఆస్యంబు తెల్లగా నమరియుండు
దేహంబు బలియును తెలియక యుండును
కాసయు శ్వాసయుఁ గలిగియుండు



అరుచిగుణమ్ములు నావులింతలుబుట్టు
తిక్కయుతీటయు తిరుగకుండు
కంఠంబులోనొప్పి కలవరింపులుగల్గి
పుసికట్టికళ్ళను పొసుకుచుండు
గీ. తెలుపుబారినమలమూత్రముల తెరంగు
నాల్కపై పీళ్ళునెప్పాను నడచుచుండు
హీనస్వరమునునై యుండు హిక్కయుండు
విష్ణుభైరాగితోఁ జెప్పె విశదముగను.

తా. కఫజ్వరమనగా శ్లేష్మజ్వరము దీనిగుణములు-ముఖము తెల్లగనుండును. శరీరముయొక్క చలినిరెఱుఁగక యుండును. కాసలును శ్వాసలును కలిగియుండును. అరుచిగుణమును ఆవులింతలును గలిగియుండును. తిక్కయు తీటయు వదలకుండ నుండును. గొంతులోనొప్పియు.కలవరింతలునుకలుగును. నేత్రములు పుసికట్టి పుసికింతలుగలిగియుండును తెల్లనిమలమును మూత్రమునుపడుచుండును. నాలుకమీద పీసు కారుచుండును. స్వరహీనమయి యుండును. హిక్కగానుండును. అనివిష్ణుమూర్తి బయిరాగితో విశదముగా బలికినాడు.

## 31 భూతజ్వరనిదానము.

సీ. భూతజ్వరంబును బుధులారవినరయ్య
వెర్రిమాటలుపల్కు వికలనొందు
అన్నంబుపై చాల యాపేక్షపడుచుండు
పీపనపై కనుల్ విరిసియుండు
పాడుచునాడుచు పడినిద్రబోవుచు
పరిపరివిధముల బలుకుచుండు
విరివైనజ్వరముచే విడువకవణకుచు
అపసవ్యములుకొన్ని యాడుచుండు

